ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 29 జూలై 2025
పేజీలు : 10




# కార్యకర్తలే పార్టీ బలం

మాజీ ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డి

చిన్నంబావి మండల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం

రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

# పారిశుధ్య చర్యలు చేపట్టాలి

నవాబ్ పేట మండలం కాకర్లపాడు గ్రామం లో పర్యటించిన కలెక్టర్

గ్రామంలో పి.ఏ.సి.ఎస్.ఎరువుల విక్రయం, కె.జి.బి. వి, తహసిల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం తనిఖీ చేసిన కలెక్టర్

గ్రామం లో జ్వర పీడితుల గృహాలను సందర్శించిన కలెక్టర్



వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం నవాబ్ పేట్ మండలం కాకర్లపాడు గ్రామంలో జ్వరాలు ప్రబలిన నేపథ్యం గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి జ్వర సర్వే త్వరగా పూర్తి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు ఉన్నాయి ఎన్ని ఇండ్లు సర్వే చేశారు అని అడిగారు. గ్రామంలో 590 ఇండ్లు ఉన్నాయి వాటిలో 390 ఇండ్లు జ్వర సర్వే చేసినట్లు వైద్య సిబ్బంది వివరించారు

# అధికారులు అంటేనే నిర్లక్ష్యం

ఆ నిర్లక్ష్యం వల్లే ఒక వ్యక్తి ప్రాణం బలి



జిల్లా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ వారు ప్రైవేటు స్కూల్ ల యజమాన్యంకు కొమ్ము కాస్తున్నారు

అధికారులు మమ్ములను ఎవరు ఏమి చేయలేరు అనే నిర్లక్ష్యముతో ప్రైవేట్ స్కూల్ యజమాన్యులు

ఈ నిర్లక్ష్యానికి గల కారణం అధికారులే కారణం

జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు



# పత్తి విత్తన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

జోగులంబ గద్వాల జిల్లా సీడ్ పత్తి సాగు చేసిన రైతులకు పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.గద్వాల జిల్లా రైతులు సుమారు 50 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు డబ్బు చెల్లింపులు చేయలేదని ..

# డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా, జ్వరాలు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి

??నవాబ్ పేట మండలం కాకర్లపాడు గ్రామం లో పర్యటించిన కలెక్టర్

??గ్రామంలో పి.ఏ.సి.ఎస్.ఎరువుల విక్రయం, కె.జి.బి. వి, తహసిల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం తనిఖీ చేసిన కలెక్టర్

??గ్రామం లో జ్వర పీడితుల గృహాలను సందర్శించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూలై 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం నవాబ్ పేట్ మండలం కాకర్లపాడు గ్రామంలో జ్వరాలు ప్రబలిన నేపథ్యం గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి జ్వర సర్వే త్వరగా పూర్తి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు ఉన్నాయి? ఎన్ని ఇండ్లు సర్వే చేశారు అని అడిగారు. గ్రామంలో 590 ఇండ్లు ఉన్నాయి వాటిలో 390 ఇండ్లు జ్వర సర్వే చేసినట్లు వైద్య సిబ్బంది వివరించారు 390 మందిలో ఎంత మందికి జ్వరాలు వచ్చాయి అని కలెక్టర్ అడిగారు. 8 మందికి జ్వరాలు వచ్చినట్లు, ఇందులో ఇద్దరికి చికెన్ గున్యా వచ్చినట్లు తెలిపారు. జ్వరాలు వచ్చిన ఇండ్ల పరిసరాలు పరిశీలించారు. వైద్య, పంచాయతీ అధికారులు గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా చేపట్టిన అవగాహన కార్యక్రమాలు తెలుసుకున్నారు. పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, కూలర్ లలో నీరు నిలవలేకుండా తొలగించాలన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. ఖాళీ ప్లాట్ లలో చెత్త చెదారం ఉంటే సంబంధిత ప్లాట్ యజమానులకు నోటీస్ లు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి పన్ను వసూలు పై కలెక్టర్ ఆరా తీశారు గ్రామంలో ఎస్.సి కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకున్న లబ్దిదారుడు మొగిలయ్య తో కలెక్టర్ మాట్లాడారు. బిల్లులు వచ్చాయా అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ బిల్లు వచ్చింది అని కలెక్టర్ కు తెలిపారు ఇందిరమ్మ ఇంటికి ఎంత ఖర్చు అవుతుంది ఎన్ని రోజులలో నిర్మాణం పూర్తి అవుతుందని అడిగారు. రైతులకు అవసరమైన యూరియాను మాత్రమే సరఫరా చేయాలి. నవాబ్ పేట్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరా పై కలెక్టర్ రికార్డులు పరిశీలించారు. యూరియా ప్రతి రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారు పరిశీలించారు. రైతులు వేసిన పంటకు అవసరమైన యూరియాను మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇప్పటికి వరకు ఎన్ని బస్తాలు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 900 బస్తాలు ఉన్నాయి. రైతులకు ఇబ్బంది కాకుండా పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు. మండలంలో కె.జి.బి.వి ని కలెక్టర్ తనిఖీ చేశారు. 10వ తరగతి గది కి వెళ్లి విద్యార్థినులతో బోధన, పాఠశాలలో మౌలిక వసతులు, భోజనం పై విద్యార్థినులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉంటుంది? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని కలెక్టర్ అడిగారు సోలార్ గీజర్ పనిచేయడం లేదు అని విద్యార్థులు చెప్పారు. సోలార్ గీజర్ రిపేర్ చేయాలని ఆదేశించారు . స్టోర్ రూమ్, వంట గదిని, రాత్రి కి వండిన భోజనం ఆహారం ను పరిశీలించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి అని కలెక్టర్ సూచించారు. కె.జి.బి. వి ఆవరణలో చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు నవాబ్ పేట్ మండలంలో తహ సిల్దార్ కార్యాలయంలో ఒక మొక్కను నాటి తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో రైతులు చేసుకున్న దరఖాస్తులను ఆగస్టు 15 లోగా పరిష్కారం చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నవాబ్ పేట్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. రైతులు చేసుకున్న ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక రూపొందించాలని, అలాగే మీ సేవా కేంద్రాల లో సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, ఎం.పి.డి. ఓ, తహశీల్దార్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**దేవరకద్ర జులై 28 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ప్రస్తుతం పని చేయాలని మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి కోరారు. సోమవారం మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అధ్యక్షతన దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సమావేశము హెచ్ హాజీలాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి . కోన రాజశేఖర్ శ్రీకాంత్ రెడ్డి సురేందర్ రెడ్డి చంద్రమౌళి . కుమ్మరి రాంబాబు ఉసెనప్ప సత్యనారాయణ , జాఫర్ పూర్ణిత . జైపాల్ రెడ్డి హెచ్ హాజీలాపూర్ గ్రామ అధ్యక్షులు కన్నయ్య, ఉపాధ్యక్షులు జగన్నాథరెడ్డి, ప్రతాపరెడ్డి, జగన్మోహన్, బొజ్జన్న గౌడ్, నారాయణ గౌడ్, బలిజ రాజేందర్ , వేణు గౌడ్, వేణుగోపాల్, నర్సింలు , సాయిరాం, కురువ ఆంజనేయులు, కురువ హనుమన్న, బోయ కృష్ణ, బోయ సత్యన్నా, కురువ దీన్ మల్లప్ప, కురువ తిరుపతి, ఫక్కిరన్న గౌడ్ , దిలీప్, కురువ అంజి, కర్ణాకర్ గౌడ్, కరుణాకర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లి బోనాల జాతరకు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కు మర్యాదపూర్వక ఆహ్వానం...



**వెల్దండ(ప్రజా జ్యోతి) జూలై 28:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే అతిపెద్ద బోనాల జాతరలో చివరి ఘట్టం ఫలహారం బండి. ఆగస్టు మూడవ తేదీన హైదరాబాదులో ఘనంగా నిర్వహించే శ్రీ ఖిల్లా మైసమ్మ తల్లి పలహారం బండి వేడుకలకు వెల్దండ మండలం సింగల్ విండో డైరెక్టర్ మట్టా వెంకటయ్య గౌడ్ కి ఫలహారం బండి నిర్వాహకుల నుండి మర్యాదపూర్వక ఆహ్వానం అందింది. ఆహ్వానంలో భాగంగా వేడుక నిర్వాహకులు ప్రత్యేకంగా మట్టా వెంకటయ్య గౌడ్ నివాసంలో కలిసి, ఆయనను సన్మానించి, కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనంతో నేర పరిశోధన సులభం

**–జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



**నాగర్ కర్నూల్ (టౌన్) : 28 జులై** ప్రజా జ్యోతి మొబైల్ ఫొరెన్సిక్ వాహనంతో నేర పరిశోధన మరింత సులభమౌతుందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన మొబైల్ ఫొరెన్సిక్ వాహనాన్ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వేగవంతమైన నేరపరిశోధన కొరకు అత్యాధునిక టెక్నాలజీతో తయారుచేసిన మొబైల్ వాహనంతో నేర పరిశోధన మరింత సులభమౌతుందన్నారుఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కొండాపూర్ రేవ్ పార్టీలో ఎంపీ కారు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కొండాపూర్ రేవ్ పార్టీ కేసులో ట్విస్ట్ వెలుగు చూసింది. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కారుపై ఎంపీ స్టిక్కర్ దర్శనమిచ్చింది. దీంతో పోలీసులు అవాక్కయ్యారు. రేవ్‌పార్టీ నిందితులకు రాజకీయంగా సంబంధాలు ఉన్నాయా అనేదానిపై పోలీసులు ఎంక్వైరీ చేశారు. స్టిక్కర్‌పై దర్యాప్తు చేపట్టిన పోలీసులు అది నకిలీదని నిర్ధారించారు. టోల్ చార్జీ కట్టకుండా తప్పించుకునేందుకే కారుకు ఎంపీ స్టిక్కర్ వేసుకున్నట్టు గుర్తించారు. ఎంపీ స్టిక్కర్ ఫేక్ అని ఎక్సైజ్ అధికారులు తేల్చారు. సీజ్ చేసిన కారు అశోక్ నాయుడిదిగా గుర్తించారు. కొండాపూర్ ఎస్‌వి సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ నిర్వహిస్తుండగా.. దాడి చేసి 11 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి భారీగా గంజాయి, ఎస్‌డి ఎబీబక్ష్త్ర

# పత్తి విత్తన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

**లి సీడ్ కంపనీల ప్రతినిధులకు మంత్రి తుమ్మల ఆదేశం**



**గద్వాల జూలై28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులంబ గద్వాల జిల్లా సీడ్ పత్తి సాగు చేసిన రైతులకు పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.గద్వాల జిల్లా రైతులు సుమారు50 వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని,నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు డబ్బు చెల్లింపులు చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు,స్థానిక ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు.ఇదే అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు,గద్వాల ఎంఎల్ఏ కృష్ణామోహన్‌రెడ్డి,రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి,సీడ్ కంపనీల ప్రతినిధులతో సచివాలయంలో మంత్రి తుమ్మల డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ,గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని,దేశానికి తలమానికమని అన్నారు.విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు.ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెల రోజుల్లోగా బకాయిలను రైతులకు వెంటనే చెల్లించాలని సీడ్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు.అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్లరూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.రైతుల లాభం,సౌకర్యం,వారి సంక్షేమమే మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు.

# పాదయాత్రతో పవిత్ర కృష్ణా జలాలతో శివునికి అభిషేకాలు పెద్ద మారూర్ గ్రామం



**చిన్నంబావి, జూలై 28 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల పెద్ద మారూర్, గ్రామంలో వెలసిన శ్రీశ్రీ, సీత రామ ఆంజనేయ, స్వామి దేవాలయంలో శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా శివునికి అభిషేకం భక్తులు పాల్గొని దైవ నామ సంకీర్తనలు ఆలపించి,సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పలువురు స్వామివారి సేవలో తరించారు.ఈ సందర్భంగా సోమవారం ఉదయం కృష్ణా నది జలాలతో పాదయాత్ర ద్వారా గ్రామ చివరిలో ఉన్న జాక్ వెల్ దగ్గర ఉన్న కృష్ణా నది దగ్గరికి చేరుకున్న గ్రామస్తులు పూజారులు,అర్చకులు దేవత విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు.అనంతరం శ్రీశ్రీ శ్రీ సీత రామ ఆంజనేయ స్వామి,శివాలయంలో శివునికి కృష్ణా నది జలాల నీళ్లను తీసుకొచ్చి శివునికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వాస్తవ్యులు దేవాలయ కమిటీ సభ్యులు హనుమంతరావు నరేంద్ర గౌడ్ భగవంతు రెడ్డి యస్. శ్రీనివాసులు రమణయ్య సురేందర్ జనార్దన్ రెడ్డి కో టి శ్రీనివాసులు నరేష్ బాలరాజు కర్ణయ్య మహేష్ యాదగిరి . మంగలి రాధాకృష్ణ బోయ శ్రీనివాసులు తబలా వడ్డ బిచ్చన్న నరసింహ కోంటీ సతీష్ కటిక శ్రీనివాసులు శివన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన కమిటీని సన్మానించిన మైనారిటీ నాయకులు



**కల్వకుర్తి, జూలై 28( ప్రజా జ్యోతి):** టీయూడబ్ల్యూజే ఐజేయు కల్వకుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులుతో పాటు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎండి జహీర్,బోల్లె రాజన్న,ముక్తాల బాల్ జంగయ్య,లతో కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన నేరటి నరేష్,లను సోమవారం కల్వకుర్తి పట్టణంలో ముస్లిం మైనార్టీ నాయకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రేష్మబేగం, ముస్లిం మైనార్టీ నాయకులు షకీల్, రెహానాబేగం, సోఫీ, సలాం, సమీర్, సలావుద్దీన్, మాజీద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి కృషి మరువలేనిది

**- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్**




**మహబూబ్ నగర్ జూలై 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కేంద్ర మంత్రిగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి జైపాల్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ కేంద్రమంత్రి ఎస్.జైపాల్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. కేంద్రమంత్రిగా దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో తన ప్రసంగాలతో ఆకట్టుకొని ఉత్తమ పార్లమెంటేరియన్ గా అవార్డు పొందారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. నేటి తరం రాజకీయ నాయకులు జైపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్ , సీజే బెనహర్, అమరేందర్ రాజు, సిరాజ్ ఖాద్రీ, లింగం నాయక్, అజ్మత్ అలీ, మహమ్మద్ అవెజ్ అహ్మద్ , జహీర్ , ప్రవీణ్, షా ఫైసల్, సుభాష్ ఖత్రి , అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో పవిత్ర కృష్ణా జలాలతో శివునికి అభిషేకాలు పెద్ద మారూర్ గ్రామం





**చిన్నంబావి, జూలై 28 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల పెద్ద మారూర్, గ్రామంలో వెలసిన శ్రీశ్రీ, సీత రామ ఆంజనేయ, స్వామి దేవాలయంలో శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా శివునికి అభిషేకం భక్తులు పాల్గొని దైవ నామ సంకీర్తనలు ఆలపించి,సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పలువురు స్వామివారి సేవలో తరించారు.ఈ సందర్భంగా సోమవారం ఉదయం కృష్ణా నది జలాలతో పాదయాత్ర ద్వారా గ్రామ చివరిలో ఉన్న జాక్ వెల్ దగ్గర ఉన్న కృష్ణా నది దగ్గరికి చేరుకున్న గ్రామస్తులు పూజారులు,అర్చకులు దేవత విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు.అనంతరం శ్రీశ్రీ శ్రీ సీత రామ ఆంజనేయ స్వామి,శివాలయంలో శివునికి కృష్ణా నది జలాల నీళ్లను తీసుకొచ్చి శివునికి అభిషేకం నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వాస్తవ్యులు దేవాలయ కమిటీ సభ్యులు హనుమంతరావు నరేంద్ర గౌడ్ భగవంతు రెడ్డి యస్. శ్రీనివాసులు రమణయ్య సురేందర్ జనార్దన్ రెడ్డి కో %శీ%టి శ్రీనివాసులు నరేష్ బాలరాజు కర్ణయ్య మహేష్ యాదగిరి . మంగలి రాధాకృష్ణ బోయ శ్రీనివాసులు తబలా వడ్డ బిచ్చన్న నరసింహ కోంటీ సతీష్ కటిక శ్రీనివాసులు శివన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవే తన జీవిత ఆశయం


కరోనా సమయంలో 400 కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేత పదుల సంఖ్యలో పేదల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు అందజేత ప్రతి సంవత్సరం గ్రామంలో చలివేంద్రం ఏర్పాటుతో దాహార్తి తీర్చుతున్నాడు మరణించిన కుటుంబాలకు అండ గా 5000 భరోసా ప్రమాదాలకు గురైన వారికి తక్షణ సహాయమే తన లక్ష్యం నాలుగు లక్షల సొంత నిధులతో శివాలయం నిర్మాణానికి పునాది వేశాడు జడ్చర్ల నియోజకవర్గం , జూలై 28, ప్రజా జ్యోతిబీ ఎదుటివారు ఏమైనా పర్వాలేదు అనుకునే నేటి రోజుల్లో అందుకు భిన్నంగా తన వంతు బాధ్యతగా వీలైనంత మార్గాల్లో తన సహాయ సహకారాలను అందించుకుంటూ ముందుకు సాగుతూ పలువురి ఆదరాభిమానాలను పొందుతున్నారు రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన అవుసుల బుచ్చయ్య, లక్ష్మమ్మల చిన్న కుమారుడు రఘు నందన చారి పేదరికంలో పుట్టి పెరిగిన హైదరాబాదులోని జిఎం సౌత్ సెంటర్ మలక్ పేట లోని టెలిఫోన్ కార్యాలయంలో తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, 2015 ఎల్బీనగర్ టెలిఫోన్ కార్యాలయం నుండి పదవి విరమణ పొందారు. అనంతరం వ్యవసాయం పైన ఉన్న మమకారంతో స్వగ్రామానికి వచ్చి తనకున్న తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమిలో నూతన ఇంటి నిర్మాణాన్ని ఏర్పరచుకొని అక్కడే ఉంటూ వివిధ రకాల పంటలను సాగు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. తన సొంత గ్రామానికి చెందిన పేద ప్రజలకు ఏదైనా చేయాలనే బలమైన ఆకాంక్షతో పరితపించిపోయి గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న శివాలయ పునర్నిర్మాణానికి తన సొంత నిధులు నాలుగు లక్షల రూపాయలతో ఆలయ పనులను ప్రారంభించి, అనంతరం దాతలు రాఘవేందర్ మరికొందరి సహాయ సహకారంతో ముందుకు సాగుతున్నారు. బీరప్ప ఆలయంలో అమ్మవారు కామరాతి, బీరప్ప మూర్తుల వెండి విగ్రహాలను ఒక కిలో వెండితో చేయించారు. కరోనా సమయంలో పోలేపల్లి గ్రామంలోని 400 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. గ్రామంలోని పేద ఆడపిల్లల వివాహాలకు పుస్తె మెట్టెలు, బియ్యం పంపిణీ చేస్తున్నారు. గ్రామంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఇప్పటికీ వంద మందికి పైగా చనిపోయిన వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు 5000 రూపాయల ఆర్థిక సహాయాలు సైతం అందించి విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు పొందారు. గ్రామంలో వాటర్ మెన్ గా పనిచేస్తున్న అలీమ్ ఆకస్మిక మృతితో కలత చెంది వారి కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి శబాష్ రఘునందన్ చారి అనిపించుకున్నారు. వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి పలువురు దాహార్తిని తీరుస్తున్నాడు. గత పది ఏళ్లుగా గ్రామంలోని బీదవారికి సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకెళ్తున్న సీనియర్ సిటిజన్ రఘునందన్ చారి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.



ఫోటోలుజి బీరప్ప ఆలయానికి కిలో వెండి విగ్రహాలను అందజేశారు (నిన్న) మృతి చెందిన గురుకుంట రాములు కుటుంబానికి అండగా 5000 రూపాయలను అందిస్తున్న చిత్రం ఆలయ దర్వాజా ఏర్పాటుకు పూజలు నిర్వహిస్తున్న రఘునందన చారి తన వ్యవసాయ క్షేత్రంలో మొక్కజొన్న పంటకు యూరియా వేస్తున్న చిత్రం రఘునందన చారి (ఫైల్ ఫోటో)

# అధికారులు అంటేనే నిర్లక్ష్యం ఆ నిర్లక్ష్యం వల్లే ఒక వ్యక్తి ప్రాణం బలి

- జిల్లా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ వారు ప్రైవేటు స్కూల్ ల యజమాన్యంకు కొమ్ము కాస్తున్నారు
- అధికారులు మమ్ములను ఎవరు ఏమి చేయలేరు అనే నిర్లక్ష్యముతో ప్రైవేట్ స్కూల్ యజమాన్యులు
- ఈ నిర్లక్ష్యానికి గల కారణం అధికారులే కారణం
- జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 28:** అధికారులు అంటేనే నిర్లక్ష్యం ఆ నిర్లక్ష్యం వల్ల ఒక వ్యక్తి ప్రాణం బలి జిల్లా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ వారు ప్రైవేట్ స్కూల్ యజమానులకు కొమ్ముకాస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ బస్ లకు ఇన్సూరెన్స్ లేకున్నా,పర్మిషన్ లేకున్నా,రోడ్ టాక్స్ కట్టకున్న రోడ్లపై ఇష్టరాజ్యాంగ తిరుగుతున్న బస్సులను చూసి చూడనట్టుగా వదిలేస్తున్న డి టి ఓ.డిటిఓ ను తక్షణమే తొలగించాలని సోమవారం గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ కి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘా నాయకులు వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం ఐజ మండల కేంద్రంలోని ప్రైవేటు లయోలా హై స్కూల్ బస్సు బలిగేర గ్రామనికి వెళ్లడం జరిగింది. విద్యార్థులను తీసుకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా ముక్కరయ్య అనే వ్యక్తిపై ఎక్కించడం వల్ల ఆవ్యక్తి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది ఈ ఘటన చాలా దురదృష్టకరం.ఇదంతా జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ యజమాన్యము నిర్లక్ష్యం వలననే.మమ్మల్ని ఏ అధికారి ఏంచేయలేరని ఇష్టానుసారంగా బస్సులను రోడ్లపై తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కూడా జిల్లా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనేది చాలా దుర్మార్గం. యాక్సిడెంట్ చేసినటువంటి బస్సుకు ఇన్సూరెన్స్ లేదు అయినా రోడ్లమీదకి తిరుగుతున్నది అంటే దానికి కారణం డిటిఓ.అండదండలతో ప్రైవేటు స్కూల్ ల యజమాన్యం బస్సులను యాతేచ్ఛగా నడుపుతున్నారని మరియు జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,పిడిఎస్ యు అధ్యక్షుడు హాలీమ్ పాషా,హరీష్,యు ఎస్ ఎస్ ఎఫ్ ఐ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు మరియు పార్లమెంటు సభ్యుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ సాహబ్ పర్యవేక్షణలో




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జూలై 28( ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా సదర్ అబ్దుల్ ఖాదర్ మరియు అందరి పర్యవేక్షణలో. నారాయణపేట జిల్లా జాయింట్ సెక్రటరీ మొహమ్మద్ తాహెర్ సాహబ్ నాయకత్వంలో, వార్డు నెం 2 లోని యువ విభాగం పార్టీలో పాల్గొంది, దీనిలో తబ్రేజ్, మిల్వాన్, షాదాబ్, జహెర్, రెహాన్, సక్లైన్, సమీర్, అయాన్, ఖాదిమ్, ముజమ్మిల్, ముబీన్ మరియు అనేక మంది యువకులు పాల్గొన్నారు. మరియు మొహమ్మద్ షోయబ్‌ను నారాయణపేట వార్డు 2 కి ఇన్‌చార్జ్‌గా నియమించారు. కార్యక్రమంలో మొహమ్మద్ షోయబ్ తాను అన్ని పరిస్థితులలోనూ సభకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ప్రజల సమస్యలకే అధిక ప్రాధాన్యం

- వృద్ధురాలిని స్వయంగా కలసిన
- జిల్లా ఎస్పీ డి. జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జులై 28:** ప్రజల సమస్యలకు చట్టపరమైన పరిష్కారాలు కల్పించేందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నాడు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ఒక విశ్వసనీయ వేదికగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు.ఓ వృద్ధ మహిళ మెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉండటాన్ని గమనించి తనే ఆఫీస్ కిందికి వచ్చి ఆమెను వ్యక్తిగతంగా కలుసుకుని ఆమె ఫిర్యాదును స్వీకరించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు ఈ ఘటన పోలీస్ శాఖ ప్రజల పట్ల చూపుతున్న మానవీయ దృక్పథానికి నిదర్శనం అన్నారు. గ్రీవెన్స్ డే లో మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించి ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఫోన్ లో సంప్రదించి వేగవంతమైన పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు.పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రజల పట్ల మానవీయంగా మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలకు తక్షణ న్యాయం అందించడమే మా లక్ష్యం అని అన్నారు.ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయబడుతూ పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని గ్రీవెన్స్ డే లో ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కార మార్గంగా నిలుస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌కు విద్యారంగంలో మైలురాయి

కాంగ్రెస్ హయాంలో మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రభుత్వం అనుమతి

ఏ. సంజీవ్ ముదిరాజ్
టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జులై 28:** మహబూబ్‌నగర్‌కు విద్యారంగంలో మరో మైలురాయి సిద్ధించిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమానంగా నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న కాంగ్రెస్ పార్టీ యొక్క అఖండ సంకల్పానికి ఇది నిలువెత్తు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లా ధర్మాపూర్‌లోని సలేమానగర్‌లో కొత్త ఇంజనీరింగ్ కళాశాల జి.కె. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ స్థాపనకు అనుమతి ఇచ్చిందని ఈ సంస్థకు అనుమతి లభించింది జేఎన్‌టీయూ హైదరాబాద్‌కు అనుబంధంగా ఉంటుందని. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రారంభం కానున్న ఈ కళాశాలలో నాలుగు కీలక బెస్ట్ టీచర్ కోర్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ ఐటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రతి కోర్సుకు 60 సీట్లు లభ్యమవుతాయి.ఇది కేవలం ఒక పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు ఇది దూరదృష్టి కలిగిన నాయకులు విద్యాపరులు విద్యను రాజకీయాలకు పక్కన పెట్టి ప్రజల అభ్యున్నతిని కేంద్రంగా పెట్టుకున్న ప్రగతిశీల ప్రభుత్వంలోని నిరంతర కృషికి ఫలితంగా ఇది సాధ్యమైంది అన్నారు. మహబూబ్‌నగర్ శాసనసభ సభ్యుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్య కళాశాలల స్థాపనకు తెలంగాణ స్కిల్ యూనివర్సిటీతో ఇంగ్లీషు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కోసం ఒప్పందాలు కుదుర్చే ప్రయత్నం వరకు ఆయన నాయకత్వం యువతకు అనేక అవకాశాల తలుపులు తెరిచింది.ఇప్పుడు జి.కె. ఇంజనీరింగ్ కళాశాల అనుమతిలోనూ ఆయన చురుకైన పాత్ర మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు ఈ కళాశాల వెనుక ఉన్న ఇమ్తియాజ్ ఇస్సాక్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి. హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరంగా అనుసంధానం చేస్తూ అనుమతుల సాధన కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. ఆయన టీఆర్ఎస్‌కు చెందిన సీనియర్ నేత అయినప్పటికీ రాజకీయాలకు అతీతంగా సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేయడం స్ఫూర్తిదాయకం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ సమగ్ర అభివృద్ధి పట్ల నిబద్ధతకు నిదర్శనం, రాజకీయ భేదాలు ఎదురుగా ఉన్నా ప్రజా ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాడు అన్నారు. ఇంకా ప్రత్యేకంగా గుర్తించవలసిన వ్యక్తి కె.ఎస్. రవి కుమార్ జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్. దశాబ్దాల క్రితం మహబూబ్‌నగర్‌లో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యకు పునాది వేసిన ఆయన కళాశాల ప్రస్తుతం స్వయంప్రతిపత్తి హోదాలో ఉంది. ఆయన దీర్ఘకాల దృష్టికోణం నిబద్ధత యువ విద్యావేత్తలకు ఆదర్శంగా నిలుస్తోంది. జి.కె. ఇన్స్టిట్యూట్ వెనుక ఉన్న యాజమాన్యంలో ఉన్నవారు తాము మహబూబ్‌నగర్‌లోనే విద్యార్థులుగా చదివిన వారు. విద్యార్థిగా ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుని, భవిష్యత్తు తరాలకు అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు. ఇది విద్య శక్తిని, సమాజానికి తిరిగి ఇచ్చే సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీపై తరచూ ఆరోపించే మతపరమైన ప్రాధాన్యత నెపథ్య ఆరోపణలకు గట్టి ప్రతిస్పందన. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ఒక్క సముదాయానికి కాదు, మొత్తం 140 కోట్ల భారతీయుల కోసం నిలబడుతుంది. జి.కె. ఇన్స్టిట్యూట్ అనే మైనారిటీ కళాశాల స్థాపన ఒక ప్రతీకాత్మక కార్యక్రమం కాదు, పక్కా వ్యూహాత్మక పెట్టుబడి. ఇది ఉపేక్షించబడిన వర్గాలకు సాధికారతనిచ్చే ప్రణాళికలో భాగం. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించాలన్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ దృఢ సంకల్పానికి ఇది పునాది అని నిలుస్తుందని ఆయన తెలిపారు.

# బీసీలను విస్మరించడం తగదు

బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ జూలై 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బీసీలను విస్మరిస్తే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీ సమాజం మొత్తం ముందుంటుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ హెచ్చరించాడు. ఆర్ అండ్ బి అతిథి గృహం దగ్గర వివిధ కుల సంఘ పెద్దలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనలో భాగంగా అతని ముందు రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ ను అవమానకరంగా గోబ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ అసభ్యకరమైన పదజాలాన్ని వెనుక ఉండి చేయించినటువంటి ఎంపీ డీకే అరుణ కు భవిష్యత్తులో బీసీల నుంచి తగిన గుణపాఠం తప్పదన్నాడు. బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ కు మూడుసార్లు మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం ఇచ్చి తప్పుకున్న సంగతిని మరిచిన మీరు అతనిని అవమానిస్తూ అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును చూస్తే మా బీసీ ఓట్లతో మీకు తగిన విధంగా బుద్ధి చెప్తామన్నాడు. జిల్లావ్యాప్తంగా వివిధ పార్టీలలోని బీసీ నాయకులు అందరూ ఒకే నినాదంతో రాజకీయ చైతన్యంతో, రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకెళుతున్న ఇటువంటి తరుణంలో ఇలాంటి సంఘటనలు తీవ్రంగా పరిగణిస్తామని భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి సంఘటనలు బీసీలపైన అవమానకరంగా ప్రవర్తించిన, జరిగిన బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని శ్రీనివాస సాగర్ అన్నాడు. పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ బీసీ ఓట్లతో గెలిచి బీసీలను విస్మరించి అధికారం అనుభవిస్తూ వివిధ పార్టీలలో సీనియర్లుగా ఉన్నటువంటి శాంతికుమార్, తీన్మార్ మల్లన్న లాంటి బీసీలపైనే దాడులు చేయడాన్నీ తీవ్రంగా ఖండించాడు. కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ బీసీలలో సీనియర్ నాయకుడైన శాంతి కుమార్ లాంటి వ్యక్తికి ఇటువంటి అవమానకరం జరగడం చూస్తే భవిష్యత్తులో యువకులు కానీ కొత్తగా యువత రాజకీయంగా ముందుకు వచ్చి ఎలా ఎదుగుతారని ఆయన ప్రశ్నించాడు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గేష్ ,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి .శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జులై 28 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు తరగతి గదిలో పాఠ్యాంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకోవాలని, అర్థం కాకపోతే వెంటనే ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామాలను కలెక్టర్ సందర్శించారు. కడుకుంట్ల గ్రామంలోని ప్రభుత్వ జడ్పి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదిలో పాఠ్యాంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకోవాలని, అర్థం కాకపోతే వెంటనే ఉపాధ్యాయులను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. కొంతసేపు గణిత ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధిస్తున్న తీరును స్వయంగా తరగతి గదిలో కూర్చుని పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు గణితశాస్త్రంలోని పలు అంశాలను బోధించి వాటిపై విద్యార్థులకు ప్రశ్నలు సంధించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. బట్టి పట్టకుండా మెలకువలను నేర్చుకోవడం ద్వారా గణితంలో మంచి ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన కడుకుంట్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డెలివరీ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి జిల్లాలో వానాకాలం సీజన్ నేపథ్యంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పెద్దగూడెం గ్రామంలోని తిరుమల ఫర్టిలైజర్ దుకాణాన్ని, ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎరువుల నిల్వను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు యూరియా, ఇతర ఎరువుల నిల్వకు సంబంధించిన బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఎరువులకు సంబంధించి రైతులకు ఇబ్బందులు సృష్టించవద్దని చెప్పారు. రోజు ఎంత మేరా ఎరువులు అమ్ముతున్నారని, స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వైద్యాధికారులు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ బలం

: మాజీ ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డి

చిన్నంబావి మండల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం

రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం







**చిన్నంబావి మండలం జులై 28 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్లో ఉమ్మడి మండలాల ఇంచార్జ్ గోవిందు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా కేసీఆర్ నేతృత్వంలో మనం చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్క కార్యకర్త సమయస్ఫూర్తితో ప్రజల దృష్టికి తీసుకువెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ జండాను ఎగరవేయడమే లక్ష్యంగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బీర హర్షవర్ధన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశానికి మాజీ శాసనసభ్యులు బీర హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బీర హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపు పై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తోన్న మోసాలతో పాటు రేవంత్‌రెడ్డి ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో పాటు రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు చేస్తోన్న ద్రోహాన్ని కూడా ప్రజలకు వివరించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాల్లో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం గురించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ వైఖరి గురించి ప్రజలకు విడమిర్చి చెప్పాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలు, నిరసన కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచ్చేసలా పార్టీ కార్యకర్తలను హర్షవర్ధన్ రెడ్డి సూచించారు. అలాగే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని స్థానిక ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. చిన్నంబావి మండలా నికి కూతవేటు దూరంలో సభ నిర్వహించిన సీఎం గారు మా నియోజక వర్గానికి వరాల జల్లు కురిపించి పోతాడు అనుకున్నాం కానీ మాజీ సీఎం కేసీఆర్ గారి జపం చేసి పోయాడు. గతం గురించి మాట్లాడే అర్హత మంత్రి గారికి లేదు 9 ఏళ్ల 6 నెలలు బీఆర్ఎస్ పార్టీ లో ఉండి అన్ని పదవులు అనుభవించి ఇప్పుడు మాట్లాడుతున్నారు అంటే వారి విజ్ఞత కే వదిలేస్తాం. మీరు చిన్నంబావి మండలం అభివృద్ధి జరగాలంటే అప్పటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఉన్నపుడు దేవరకొండ, కొల్లాపూర్, చిన్నంబావి మీదుగా నూతన హైవే కు ప్రతిపాదనలు పంపారు. మీకు చిత్త శుద్ధి ఉంటే హైవే ను తీసుకు రావాలి అని డిమాండ్ చేశారు. చిన్నమారు గ్రామం లో మాజీ ఉప సర్పంచ్ బాలపీరు యాదవ్ గారి పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేస్తే స్థానిక ఎస్సై దగ్గరకి వెళ్లినా అధికార పార్టీ నాయకుల అండ చూసుకుని దాడి జరిగిన వారికి న్యాయం చెయ్యలేదు. శ్రీధర్ రెడ్డి హత్య జరిగి ఇన్ని రోజులు గడిచిన దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. నిండా నీరు ఉన్న సాగునీరు అందించాలననే సోయి లేని ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశం లో వారితో పాటు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమనమ్మ చిన్నారెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పలత, మాజీ ఉమ్మడి మండల ఇంచార్జ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మీ కుర్మయ్య, మాజీ సర్పంచ్ లు చక్రవర్తి, మాజీ మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్, కొప్పునూరు వడ్డేమాన్ రామకృష్ణ. ఆటో కురుమయ్య, టైలర్ కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేకర్ యాదవ్, మాజీ ఉప సర్పంచులు మధుసూదన్ రెడ్డి, బాలపీర్ యాదవ్, ఆనంద్ యాదవ్, వెంకటస్వామి, గోపాల్, చంద్రుడు, చిన్న గట్టన్న ముఖ్య నాయకులు శివ, తిరుపాలు, నంది రాజేశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, రాజారెడ్డి, గూడెపు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన ఐజేయు నాయకులు



**వనపర్తి ప్రతినిధి, జులై 28 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కొత్తకోట మండల రిపోర్టర్ గా పని చేస్తున్న తిరుపతి రెడ్డి ఇటీవల అనారోగ్యం కు గురి అయ్యి మహబూబ్ నగర్ లో వైద్యం పొందారు. విషయం తెలుసుకున్న టి యు డబ్ల్యూ జె(ఐ జె యు) నాయకులు సోమవారం సాయంత్రం తిరుపతి రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకన్నారు. ఆరోగ్యపరంగా, ఇతర ఏదేని సమస్యల పరంగా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తెస్తే వాటి పరిష్కరం విషయంలో యూనియన్ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్, ఐ జె యు జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి, వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మాధవరావు, బి రాజు, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, కోశాధికారి డి మన్యం, వనపర్తి నియోజకవర్గం అధ్యక్షులు బి విజయ్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి అరుణ్, జర్నలిస్ట్ ఈశ్వర్ ఉన్నారు.

## నేడు నర్వకు మంత్రి రాక



**నర్వ జులై 28 ( ప్రజా జ్యోతి)** నేడు నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరి వస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, మంత్రి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు సంబంధించిన లబ్ధిదారులకు, ధ్రువపాత్రాలను అందజేస్తూ ఇందిర మా ఇండ్ల భూమి పూజ చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమాలకు మండల నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులు పాల్గొనాలని తెలిపారు

## నాల్గవ నేషనల్ కరాటే కుంగ్ ఫూ తైక్వాండో

ఛాంపియన్ షిప్ బ్రోచర్ ఆవిష్కరణ



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జులై 28:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తేదీ 10 ఆగస్టు 2025 ఆదివారం నాడు జిల్లా కేంద్రంలో బోయపల్లి గేట్ రోడ్డు లో ఉన్న రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న నాల్గవ నేషనల్ కరాటే కుంగ్ ఫు తైకాండో చాంపియన్ షిప్ బ్రోచర్ ను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.పి.వెంకటేష్ చేతుల మీదగా సోమవారం నాడు బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు కోటకదిర వెంకటేశ్. సీనియర్ కరాటే మాస్టర్ కోటకదిరి నర్సింలు. హరి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యబావి వీరభద్ర స్వామి వారికి ఘనంగా హెూమ కార్యక్రమాల నిర్వహణ...



**వెల్దండ (ప్రజా జ్యోతి )జూలై 28:** వెల్దండ మండల కేంద్రంలో శ్రావణమాసంలో తొలి సోమవారం సందర్భంగా శ్రీ అయ్యబావి వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా అభిషేకం, స్వామివారికి విశేషాలంకరణ మరియు హెూమం నిర్వహించడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ లో పరమేశ్వర్, చంద్రశేఖర్, ఈశ్వరప్ప , కుమారప్ప, సర్వేశ్వర్, ఉమేష్ నందీశ్వర్, భక్తులు, తదితరు పాల్గొన్నారు.